వేసవి కాలపు రాత్రి ఎట్లా వుండాలో అట్లాగే వుంది ఆ రాత్రి. ఓ ప్రక్కన వుక్కపోత, మరో ప్రక్కన దోమల బాధ. ఫాన్ వేద్దామంటే వేడి గాలి మా శ్రీమతికి పడదుగాక పడదు.

అయినా ధైర్యంచేసి ఫ్యాన్ వెయ్యనే వేసేను. వేసేసి మా శ్రీమతి వైపోసారి చూసేను. ఆమె నలుక్కుంటూన్నట్లు ఏదో మూలిగి, నెమ్మదిగా మరోపక్కకు తిరిగి పడుకుంది. బతుకుజీవుడా అనుకొని, ఆపేసిన కాశీ మజిలీ కథను మళ్ళీ అందిపుచ్చుకున్నాను.

కథ మాంచి రసపట్టులో వస్తోంది. సిగరెట్ ఒకటి వెలిగించుకుందామని అనుకుంటూ వుండగా, మంచంమీద వున్న మా శ్రీమతి "బుజ్జిగాడి పెళ్ళాం ఎట్లా వుంటుందో" అని అస్పష్టంగా గొణగడం వినిపించింది.

బుజ్జిగాడంటే మాకు పుట్టబోయే ప్రథమ సంతానం ముద్దు పేరు. బుజ్జిగాడు ఏ రోజునైనా అవతరించవచ్చునని డాక్టర్ల అభిప్రాయం. అయితే బుజ్జిగాడే అవతరించనిదే అప్పుడే వాడికి భార్య ఒకటి ఎక్కడ్నుంచి వచ్చిందా అని అనుమానం వచ్చింది నాకు. కాని, నేను సరిగా విన్నానో, లేదో అనే సందేహం ఒకటి వచ్చి అడ్డు పడగా, మా శ్రీమతివైపు చూసి, "ఏయ్ కాంతీ! మేలుకునే వున్నావా, కలవరిస్తున్నావా?" అని అడిగేను.

"ఊఁ" అంటూ మూలిగి, కళ్ళు తెరచి, అదేదో కలలో చూస్తున్నట్లు నా వైపోసారి చూసి, మళ్ళీ కళ్ళు మూసుకుంది కాంతి.

మా వివాహం అయిన మూడేళ్ళకు కలగబోయే ప్రథమ సంతానం కనక, ఆచారం ప్రకారం ప్రథమ కాన్పు పుట్టింట్లో అవ్వాలని కాంతిని వాళ్ళ వూరు పంపిద్దామనుకున్నాను. పాపం వాళ్ళ తల్లిదండ్రులు కూడా కాంతిని తీసుకెళ్ళాలని ముచ్చటపడుతూ వుత్తరం కూడా రాశారు. కాని కాంతి పాతకాలపు చింతకాయ పచ్చడి అభిప్రాయాలున్న మనిషి కాకపోవడం వల్ల, అక్కడకు వెళ్ళనుగాక వెళ్ళనంది. పైగా అసలే ఇబ్బందుల్లో మునిగి వున్న తల్లిదండ్రులకు మరింత భారం అవడం తనకు ఏ మాత్రం యిష్టం లేదంది. అటువంటి బాధ్యతలన్నీ "భర్తవైన మీవే" అని కుండ బద్దలకొట్టినట్లు చెప్పేసింది. కాంతి అభ్యుదయ భావాలకు ఆనందించినవాడనై "సరే అట్లాగే" కానివ్వమన్నాను.

కాశీమజిలీ కథలో, రాజకుమారుడు రహస్యంగా అంతఃపుర ప్రవేశం చేసి రాజకుమార్తెను కలుసుకోబోతున్నాడు. మా ఆవిడ మళ్ళీ సన్నగా మూలగడం వినిపించింది.

"కాంతీ! ఒంట్లో ఎట్లా వుంది? బాగానే వుందా?" అని కొంచెం ఖంగారుగానే ప్రశ్నించేను.

కాంతి నెమ్మదిగా కళ్ళు తెరచి, క్షణం ఆగి, "ఆ బాగానే వుంది గాని, ఆకలి దంచేస్తోందండి" అన్నది.

"ఆకలా? ఇప్పుడా? ఇప్పుడేం దొరుకుతాయి? రాత్రి పది దాటింది కదా- దుకాణాలు కూడా కట్టేసి వుంటారే!" అన్నాను.

"అబ్బ! ఆకలేస్తే మిఠాయి దుకాణా లేనా గతి? రామ, రామ! నేను కాన్పుకి మా పుట్టింటికి వెళ్ళి వుంటే ఏమయిపోయేవారో గదా!" అంటూ మంచంమీద అంచున కూర్చుని "అటుకులు వుంటాయి చూడండి." అన్నది

"అటుకులా? అటుకులు ఎక్కడివి?" అన్నాను ఆశ్చర్యంగా.

"మీకు అన్నీ ఆశ్చర్యమేనండి. అదిగో- ఆ బల్లపైన డబ్బాలో వున్నాయి

**ప్రణయ కలహాలు**

'భార్యా భర్తల మధ్య
ప్రేయసీ ప్రియుల మధ్య

వచ్చే తగూలను గురించి స్వీయానుభవాలు ఒక పేజీకి మించకుండా రాస్తే రూ. 50/- బహుమతిని మీరు గెలుచుకుంటారు. ఈ పోటీలో పాల్గొనే యువతీయువకులు తమ పూర్తి పేర్లను వెల్లడించడం యిష్టం లేనివారు (పూర్తి చిరునామా వ్రాసినా) పొడి అక్షరాలను మాత్రమే ప్రకటిస్తాం.

'ప్రణయ కలహాలు'
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక
పోస్ట్ బాక్స్ నెం. 712.
విజయవాడ-520 010 కి మీ వ్యాసాలను పంపాలి.

—ఎడిటర్

అందుకోండి. రేపు నేను హాస్పిటలుకి వెళ్ళితే, మీకు టిఫిన్ చెయ్యడానికి వుంటాయి కదా అని యిన్ని వేరుసెనగలు కలిపి వేయించి పెట్టేను" అన్నది.

"ఏమిటి హాస్పిటలు అంటున్నావు.... కొంపతీసి 'టైం' దగ్గర పడుతోందేమిటి?" అన్నాను కొంచెం బెరుగ్గా.

ఆమె తల అడ్డంగా వూపి, ఒక్క క్షణం బిగ్గరబిగుసుకున్నట్లు కూర్చుని, మరు క్షణంలోనే సర్దుకుంది.

చెప్పొద్దూ, నాకు నిజంగానే గాభరా పుట్టింది. అయినా "చూడు కాంతీ! ఖంగారేం పడకు, కొంచెం రిలాక్సుఅవ్వు. మరేం ఫర్వాలేదు - అదే సర్దుకుంటుంది" అని ధైర్యం చెప్పేను మేకపోతు గాంభీర్యం తెచ్చుకుని.

"ఆ! ఇప్పుడు బాగానే వుందిలెండి. ముందు ఆ అటుకుల డబ్బా అందుకోండి మహాప్రభూ........ ఆకలి పేల్చేస్తోంది" అంది గునుస్తూ.

"అటుకుల డబ్బాయేనా? ఏది ఆ బల్లమీద వున్నది. ఆ పేకదూ! మ్యార్, మ్యార్" అంటూ అటుకులడబ్బా పైనున్న మూతను వూడదీసి, మా శ్రీమతి చేతిలో పెట్టేను.


శ్రీమతి గుప్పెడు అటుకుల్ని తీసుకుని నోట్లో వేసుకుని ఎంతో యిష్టంగా కరకర నమల సాగింది. ఆమె అటుకులు నముల్తుంటె చూస్తూ కూర్చోవడం బాగుండదని, ఓ సిగరెట్ వెల్గించుకుని, రెండు దమ్ములు లాగేక, చిక్కబట్టుకున్న ధైర్యంతో "చూడు కాంతీ! డాక్టర్ కృష్ణవేణిని ఓసారి పిలిపిస్తే మంచిదేమో" అన్నాను.

"అబ్బే, అప్పుడే తొందర లేదులెండి. ఇంకా 'టైం' వుంది" అటుకుల రుచిని ఆనందిస్తూనే అన్నది.

"తొందర లేదని నీకెట్లా తెల్సు. పిలిస్తే ఆవిడొచ్చి చూసి చెబుతుందిగా" అన్నాను, కాలుస్తూన్న సిగరెట్ వైపే చూసుకుంటూ.

"అంటే నేను ఈమధ్య చదివిన పుస్తకాలన్నీ దండగేనంటారు. నా అవసరం నేను తెల్సుకోలేనని అనుకుంటారు." అన్నది.... తనను కించపరచినట్లు బాధపడిపోతూ.

"అబ్బే! నా ఉద్దేశ్యం అది కాదనుకో" అంటూ పీళ్ళు నమిలేసి, అటుకుల కరకర ధ్వనులను వింటూనే సిగరెట్‌ను పీల్చ సాగేను.



# బుజ్జిగాడి పెళ్ళాం



## శివం

బుజ్జిగాడి పెళ్ళాం సంగతి ఆకస్మికంగా గుర్తుకొచ్చి, లేని వుత్సాహాన్ని తెచ్చిపెట్టుకుని, కొంచెం స్పష్టంగానే అడిగేను. "ఆ! ఇందాక ఏమిటో బుజ్జిగాడి పెళ్ళాం అంటున్నావు? కలేమైనా వచ్చిందా?"

"ఓ! అదా! కలా కాదు ఏమీ కాదు. నిజంగానే బుజ్జిగాడి పెళ్ళాం గురించి ఆలోచిస్తున్నాను" అన్నది శ్రీమతి చిరునవ్వుతో.

ఈవిడకేదో మతి పోతున్నట్లుంది అని లోలోపలే అనుకుని, పైకి మాత్రం "ఓ- అట్లాగా" అనేసి వూరుకున్నాను. అనక డాక్టర్ వస్తే యీ విషయం కూడా చెప్పడం మరచిపోకూడదని నిర్ణయించుకుని.

"పెళ్ళిళ్ళు మనం అనుకున్నట్లు జరగవు. అవి ఎప్పుడో రాసి పెట్టేసి వుంటాయి. మన ప్రమేయం ఏమీ లేకుండానే అవి ఆ రాత ప్రకారం జరిగిపోతాయి. ఈ సంగతి మీరు వప్పుకుంటారా, లేదా?" అన్నది.

సీతగారి శిష్యురాలిలాగ మాట్లాడుతూన్న శ్రీమతివైపు ఆశ్చర్యంగా, నోరు తెరుచుకుని ఒక్క క్షణంపాటు చూసేసి, వాదించి నొప్పించడం యిష్టంలేక, వో గుటక వేసి, "కాబోలును" అన్నాను.

"ఏమిటీ కాబోలున్న అంటున్నారు! నా మాటమీద మీకు నమ్మకం లేదా?" అని నిలదీసింది.

"అబ్బే, ఎందుకు లేదు. గట్టిగా వుంది" అన్నాను.

కళ్ళు యింత పెద్దవి చేసుకుని, "అహ!

# క్రీడావని

జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్‌లో ఆంధ్రులకు ప్రత్యేక స్థానం వుంది. గత నాలుగు దశాబ్దాలుగా అనేక అంతర్జాతీయ పోటీలలో మనవారు పాల్గొని పతకాలు సాధించి కీర్తిపొందారు. నేటి యువతరంలో ప్రతిభావంతులలో విశాఖ పోర్టు ట్రస్టుకు చెందిన యం. వి. మాణిక్యాలు ఒకరు. స్వయం కృషి, పట్టుదలతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాడు. జనవరి 13 నుంచి 15 వరకు బొంబాయిలో జరిగిన అఖిల భారత మేజర్ పోర్టు క్రీడోత్సవాలలో 56 కిలోల వెయిట్ లో

## యం. వి. మాణిక్యాలు

స్వర్ణపతకం సాధించడమేకాక "ఆల్ రౌండ్ బెస్ట్ లిఫ్టర్' ట్రోఫీ కూడా సాధించాడు. కొద్ది రోజుల క్రితం విజయవాడలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 52, 90, 117 కిలోల స్థాయిలలో ప్రథమస్థానం పొందడమేకాక



యిదివరకటి మన రాష్ట్ర రికార్డులను అధిగమించి 'నూతన రికార్డు' స్థాపించాడు.

సామాన్య కుటుంబం నుంచి వచ్చిన మాణిక్యాలు అనేక ఆర్థిక, కుటుంబ ఇబ్బందులను ఎదుర్కొని మన రాష్ట్ర, దక్షిణ మండల, జాతీయ స్థాయి పోటీలలో అనేక సార్లు విజయాలు సాధించాడు. మన దేశం తరపున అంతర్జాతీయ పోటీలలో పాల్గొనాలనే దీక్షతో ప్రయత్నం చేస్తున్న ఈ యువకునికి మంచి భవిష్యత్తు వుంది.

—ముకరమ్

మీరు నమ్మినట్లు కనబడటం లేదులెండి" అనేసి మరో గుప్పెడు అటుకులు నోట్లో వేసుకుని, తీపబడిగా నమలసాగింది.

"లేదు కాంతీ తప్పకుండా నమ్ముతాను. ఎంత ఒట్టుపడితే అంత ఒట్టు! డాక్టర్‌కి ఫోన్ చెయ్యనా మరి?" అన్నాను కొంచెం ఆదుర్దాతో. ఏ అర్ధరాత్రి రెండు గంటలకో తొందర పెడితే అవస్థపడవలసివస్తుందనే భయంతో.

"అబ్బ! ఏమిటండీ మీ తొందర! ఇంకా అటుకులు తినడం పూర్తి కానేలేదు. డాక్టరో.... డాక్టరో అంటూ ఏమిటా హడావుడి?" అన్నది కొద్దిగా విసుక్కుంటూ. అప్యాయంగా డబ్బా వైపోసారి చూసి, అటుకుల్ని మరికొన్ని అందుకుని, లక్షణంగా నమలసాగింది శ్రీమతి.

ఇటువంటి సమయాల్లో సిగరెట్టే శరణ్యం గనక మరోటి వెలిగించుకుని, కాశీమజిలీ పేజీని మళ్ళీ తెరిచేను.

శ్రీమతి ఒక్క క్షణం అటుకులు నమలడాన్ని ఆపి, నా వంక కొంచెం నిశితంగా చూసి, "ఏమండీ!" అన్నది.

"ఆఁ" అన్నాను. చదువుతూన్న పుస్తకంలోంచి తల ఎత్తకుండానే.

"మీరు కొంచెం ఆ పాడు సిగరెట్లు తగ్గించండి. ఈమధ్య మరీ తినేస్తున్నారు వాటి ప్రాణం."

"అవునోయి తగ్గించెయ్యాలి" అన్నాను వాదాన్ని సాగనియ్యడానికి ఏ మాత్రం సమయం కాదని గ్రహించిన వాడినయి.

"ఏం తగ్గిస్తారో! మన పెళ్ళయిన మర్నాటి నుంచీ మానేస్తానని అంటూనే వున్నారు - ఇక మానేస్తానని చెప్పడం మానేసి, తగ్గిస్తానంటున్నారు. మీ ఆరోగ్యం విషయం మీరు జాగ్రత్తగా వుండకపోతే ఎట్లాగండీ?" కొంచెం మందలింపుగా అన్నది.

"అవును. ఆరోగ్యం విషయం జాగ్రత్తగా వుండాలి కదూ! రేపటినుంచీ చూడు నిజంగా తగ్గించేస్తాను" అన్నాను చిత్తశుద్ధితో హామీ యిస్తున్నట్లు.

శ్రీమతి ఒక్క క్షణం ఏదో ఆలోచించుకుని, "ఏమండీ! మీరు నన్నే పెళ్ళాడాలని ఎప్పుడు నిర్ణయమయి వుంటుందనుకుంటున్నారు?"

ఒక్క క్షణం విస్తుపోయేను. ఇదేమి సంధిప్రలాపం కాదుగదా అనే అనుమానంతో శ్రీమతి మొహం వైపు చూశాను. ఏమీ కాదు. చక్కటి చిరునవ్వు - విజయగర్వంతో కూడిన చిరునవ్వువంటిది ఆమె పెదిమలపైన లాస్యం చేస్తోంది. ఎంతలేదన్నా- పురాణం సీతగారి శిష్యురాలు గదా! ఏదో గొప్ప 'లా' పాయింట్ కే శ్రీమతి తరుముతోంది అని వూహించుకోగల్గినా, ఆ పాయింట్ ఏమిటో యీ చిట్టిబుర్రకు వెంటనే అర్థమయ్యింది కాదు.

"ఊఁ. ఎప్పుడంటావ్? నిన్ను చూడటానికని 1980 జనవరిలో కదూ నేనూ, మా అమ్మా, నాన్నా వచ్చేము? అదిగో, అప్పుడే అయివుంటుంది" అన్నాను ఇంటర్వ్యూలో నెగ్గినవాడి మొహం పెట్టి.

"ఊహూ" అంటూ కొట్టిపారేసింది తల అడ్డంగా వూపుతూ.

"కాదూ!" ఆశ్చర్యంగా అడిగేను, కాకపోవడమేమిటి! నాకింకా స్పష్టంగా గుర్తు వుంటే. సరిగ్గా మూడేళ్ళ క్రితం జనవరిలో ఒక ఆదివారంనాటి సాయంత్రం మేం అంతా పెళ్ళి చూపులకు వెళ్ళితే! అయినా యిప్పుడు వాదోపవాదాలకు దిగి శ్రీమతి మనస్సును నొప్పించడం మంచిది కాదనుకున్నాను. మగవాళ్ళకు బాధ్యత తెలియదు అని వాదించే నారీమణులంతా నా పాయింటును జాగ్రత్తగా గమనించగలరనుకుంటాను.

"కాదు. అంతకంటె ముందుగా మీరు విద్యానగర్‌లో సుబ్బారావుగారింటికి పెళ్ళికి వచ్చినప్పుడు. పెళ్ళికొడుక్కి నేను హారతి యిస్తున్నప్పుడు మీరు నన్ను మొదటిసారిగా చూసి పిచ్చెత్తిపోయేనని చెప్పేరు గుర్తుందా? మీరే గనక ఆ పెళ్ళికి రాకపోతే, మీరు నన్ను చూసివుండేవారే కాదు. ఆ తర్వాత పెళ్ళి చూపులకి రావడమూ జరిగివుండేది కాదు"

"అవును సుమా! ఆ రోజున సుబ్బారావు గారింటికి నేను రావడంతో గ్రహాలు కటాక్షించేయి. నా కళ్ళల్లో నువ్వు పడ్డావు. ఆ తర్వాత పెళ్ళి చూపులకు మీ యింటికి రావడం జరిగింది. కరక్టే! మరింక డాక్టర్‌కి—"

"ఊహూ, కాదు. అంతకు ముందే అయ్యుండాలి. మీరు ఉద్యోగంకోసం హైదరాబాద్ రాకుండా, మరే విజయవాడకో, రాజమండ్రికో వెళ్ళివుంటే? అక్కడెక్కడా మనం కలుసుకుని వుండేవాళ్ళం కాదుగదా? అవునా!"

"అవును కాంతీ! మాటకి మారుపాటన్నా నిజం! నేను హైదరాబాద్ రావడంతో అంతా నిర్ణయ ప్రకారం జరిగిపోసాగింది. అంతే. మరింక—"

"చూద్దాం వుండండి" అంటూ ఒక్క క్షణం గట్టిగా రెండు చేతులతోమా దిల్లను పట్టుకుని పళ్ళను బిగపట్టింది. గాభరాతో నేను వులిక్కిపడి లేచి నిలబడ్డాను. చాలా ప్రశాంతంగా, నన్ను కూర్చోమని సంజ్ఞ చేసింది కాంతి. చెమటలు పట్టినంత పని

అవుతుండగా నీరసంగా కుర్చీలో చతికిల బడ్డాను.

క్షణం తర్వాత, ఏమీ జరగనట్లే, శాంతి అటుకుల్ని తీసుకుని తినసాగింది. "మీకు సైన్సులో సీటు వచ్చివుంటే, విజయవాడకు కాకుండా గుంటూరుకు వెళ్ళి వుండేవారా, కాదా? అప్పుడు బ్యాంకులో కాకుండా మరే స్కూల్లోనో కాలేజీలోనో వంతులో, డిమాన్ స్ట్రేటరో, అయ్యేవారుకదా?

శ్రీమతి ఆలోచనా ధోరణికి దిమ్మరపోయి, "అవునవును" అన్నాను నా తెలివి తక్కువతనానికి విచారిస్తున్న ధోరణిలో.

"అదికూడా కరెక్టు కాదేమోనండి! మీరు కాలేజీలో చదివే రోజుల్లో, మీరు ఏ అమ్మాయినయినా ప్రేమించి పెళ్ళి చేసుకుందామని అనుకున్నారా? నిజం చెప్పాలి" అన్నది లాలింపుగా.

"అబ్బే! రామ, రామ. ఆ రోజుల్లో అసలు ప్రేమంటే ఏమిటో తెలిస ఏడిస్తేనా? ఊరికే ఆడపిల్లల్ని అల్లరి చేసే వాళ్ళం అంతే" అని బుకాయించేసేను.

"అయితే ఎవరినీ ప్రేమించలేదంటారు."

"నిజంగా ప్రేమించలేదంటూంటే!"

"పోనీ ప్రేమించకపోతే పీడా పోయింది, ఏ అమ్మాయినైనా చూసి, 'యీ అమ్మాయిని పెళ్ళి చేసుకుంటే బాగుండు'నని మనస్సులోనైనా అనుకున్నారా అని" అన్నది నా వంక ఓరగా చూస్తూ.

ఆమె అనన్యమైన తెలివికి మనస్సులోనే జోహార్లు అర్పించి, "మనస్సులో నంటావా?"

"అవును. మనస్సులోనైనా సరే నన్నాను"

"మనస్సులో అయితే, హేమమాలినిని సినిమాలో చూసి, యిట్లాంటి అమ్మాయి పెళ్ళాం అయితే ఎంత బాగుండును అనుకున్నాను."

"ఛ! సినిమాలోని మనుషుల సంగతి కాదండి. బయట మనుష్యులు - అంటే కాలేజీలోనూ, కాఫీ హోటళ్ళవద్ద, సినిమా హాల్సు బయట, పెళ్ళిళ్ళ దగ్గర వగైరా వగైరా స్థలాల్లో" అని విడమరిచి చెప్పింది.

"ఊహూ. బయటి మనుష్యుల్ని చూస్తే ఆ రోజుల్లో అటువంటి దురాలోచనలే వచ్చేవి కావు. ఏటొచ్చీ ఆ తర్వాత, విన్న సుబ్బారావుగారింట్లో—"

"ఆ! మహా గొప్పవారు చేశారుగాని - ఆ సంగతి వదిలెయ్యండి. పోనీ మీరు గనక, కృష్ణాజిల్లాలో పుట్టకుండా, ఏ తూర్పు గోదావరి జిల్లాలోనో, లేక విశాఖ జిల్లాలోనో పుట్టివుంటే—"

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

# 1984 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీ

రక్తాక్షి 1984 ఉగాది సందర్భంగా ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సస్పెన్స్ కథల పోటీ నిర్వహిస్తోందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. రచయితలు, రచయిత్రులు ఈ కథల పోటీలో పాల్గొని మాతో సహకరించవలసిందిగా కోరుతున్నాము.

మొదటి బహుమతి రు. 500/-

రెండవ బహుమతి రు. 300/-

మూడవ బహుమతి రు. 200/-

సస్పెన్స్ కథల పోటీలో పాల్గొనేవారు
పాటించవలసిన నిబంధనలు:

1. కథ తెలుగు జీవితానికి సంబంధించినదై వుండాలి. అనువాదాలు, అనుసరణలు స్వీకరించబడవు.
2. 10 అరఠావులకు మించిన పెద్ద కథలు స్వీకరించబడవు.
3. కథ తమ స్వీయరచన అని, అముద్రితమని వ్రాతపూర్వకమైన హామీతో సంతకం చేసి కథతో పాటు పంపాలి.
4. కలం పేరు కాక అసలు పేరు, పూర్తి చిరునామా ఇవ్వాలి.
5. పోటీకి పంపిన కథలు తిప్పి పంపబడవు. స్టాంపులు అంటించిన కవరు కథతోపాటు పంపనవసరం లేదు.
6. ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక 1984 రక్తాక్షి ఉగాది కథల పోటీకి అని కవరు మీద స్పష్టంగా వ్రాయాలి. పోటీలో బహుమతికి యోగ్యమైనవిగా కథలను ఎన్నికునే విషయంలో ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంపాదకుని నిర్ణయమే తుదితీర్పు. ఈవిషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
7 బహుమతి పొందిన కథలు, వాటి వివరాలను ఉగాది సంచికలో ప్రకటిస్తాము. బహుమతికి ఎన్నికున్న కథలేగాక ప్రచురణకు యోగ్యమైనవని భావించిన కథలు కూడా ఎన్నికుని వీలు వెంబడి ప్రచురిస్తాము. కథలు చేరవలసిన ఆఖరుతేదీ 10 మార్చి 1984.

చిరునామా:

ఎడిటర్, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
పోస్టుబాక్సు నంబర్ 712, విజయవాడ-520010

—ఎడిటర్

# 'అన్న' పాలనపై అతివల అభిప్రాయాలు

శ్రీ ఎన్.టి. రామారావు నాయకత్వంలోని 'తెలుగుదేశం' ప్రభుత్వ పాలనపై స్త్రీలు తమ అభిప్రాయాలను వ్రాసి పంపితే, వాటిలో ప్రచురణకు యోగ్యమైనవాటిని 'ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక'లో ప్రచురిస్తాము. వ్యాసాలను 'అన్న పాలనపై అతివల అభిప్రాయ వేదిక', c/o ఎడిటర్, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పోస్టుబాక్సు నెం. 712, విజయవాడ–10' చిరునామాకు పంపాలి.

—ఎడిటర్

"అబ్బా శాంతీ! దయతల్చి యింక ఆ విషయం వదిలెయ్యి, అవతల నీకు—"

శాంతి నవ్వుతూ అటుకుల డబ్బాను బల్లమీద వో మూలగా పెట్టి బల్లను రెండు చేతులతోనూ గట్టిగా పట్టుకుని నిలబడింది. ఆమె మొహంలో సంతోషం ప్రకాశిస్తోంది. కళ్ళు వుత్సాహంతో మెరిసిపోతున్నాయి ఏదో అర్థంకాని అద్వితీయమైన విషయాన్ని అర్థం చేసుకున్నట్లు పెదవులపైన చిరునవ్వు తొంగి చూస్తోంది. తామిద్దరూ కలుసుకుని వివాహం చేసుకోవాలని ఎన్నడో రాసిపెట్టి వుంది. అందుకే తను విశాఖలోనో, రాజమండ్రిలోనో పుట్టక, కృష్ణాజిల్లాలో పుట్టేడు. సైన్సులో సీటు దొరక్క ఆర్ట్సు తీసుకుని విజయవాడలో చదివేడు. రైల్వేలో ఉద్యోగం దొరికినా కలకత్తా వెళ్ళక, బ్యాంకులో వుద్యోగంకోసం ప్రయత్నించి హైదరాబాద్‌లో చేరేడు. హైదరాబాద్‌లో కూడా ఆదివారపుపూట ఏ సినిమాకో వెళ్ళక సుబ్బారావుగారింట్లో పెళ్ళి చూడటానికి వెళ్ళి, హారతిస్తున్న శాంతిని చూసి ప్రేమ వలలో పడిపోయేడు. శాంతి అన్నట్లు యిదంతా ఎప్పుడో ముందుగానే జరగాలని రాసిపెట్టి వుండకపోతే, యిట్లాగే ఎందుకు జరుగుతుంది? ఇదంతా శాంతి పిచ్చి ఆలోచనా లేక నిజమేనా? ఆలోచనలతో వుక్కిరిబిక్కిరి అవుతున్నాను.

"ఏమిటండీ అట్లా చూస్తూనుంచున్నారు? హాస్పిటలుకి ఫోన్ చెయ్యరూ?" అన్నది శాంతి.

"హాస్పిటలుకా? ఫోనా? ఫోనెందుకు— మనం వెళ్ళమూ?" అన్నాను ఆశ్చర్యంగా.

"అయ్యో రామ! ఈ అర్థరాత్రి ఎట్లా వెళ్తామండీ. ఇక్కడ ఆటోలు, రిక్షాలు దొరికిచావవు కదా?"

"శాంతీ! నువ్వు వూరికే ఖంగారుపడకు. టేక్ యిట్ యీజీ. నేనున్నానుగా" అన్నాను లేచి నిలబడి. వణుకుతూన్న చేత్తో సిగరెట్ పీకను నోట్లో పెట్టుకుని గబగబా నాలుగు దమ్ములు పీలుస్తూ.

"అమ్మ – బాధ" అంది మళ్ళీ బల్లను గట్టిగా రెండు చేతులతో అదిమి పట్టుకుని, పళ్ళను బాధతో బిగపట్టుకొని.

"ఒస్తున్నా." అంటూ సిగరెట్ పీకను అవతల పారేసి, త్వరితంగా చొక్కా, లాగూ తొడుక్కోసాగేను.

"అబ్బా! ఇప్పుడు ఆ డ్రస్సుకి తొందర ఏమొచ్చిందండి! ముందు హాస్పిటలుకి ఫోన్ చెయ్యండి. ఆట్టే ఆలస్యం చెయ్యడానికి వీలు లేదు" అన్నది శాంతి. నెమ్మదిగా బల్లకు ఆనుకుని నిలబడి, నన్ను ఖంగారు పెట్టేస్తూ.

"చూడు శాంతీ! ఇటువంటి సమయాల్లోనే ప్రశాంతంగా ఆలోచించాలి. ఖంగారు పడకు. ఇప్పుడు డాక్టర్‌గారిని యింటికి పిల్చి లాభంలేదు. మనం హాస్పిటలుకి వెళ్తే మనల్ని ఎవ్వరూ సరిగ్గా చూడరు. అంచేత డబ్బు పోతే పోయింది – మనకి తెల్సిన నర్సింగ్ హోమ్‌కే వెళ్ళడం మంచిది. అక్కడికే ఫోన్ చేస్తాను – వెంటనే అంబులెన్సును పంపించమని. మనం పావుగంటలో నర్సింగ్ హోంలో వుంటాం" అన్నాను.... నా మనస్థైర్యానికి నేనే ఆశ్చర్యపోతూ.

"సరే ఏదో త్వరగా కానివ్వండి. అబ్బా! యిప్పుడా మొహానికి పౌడర్ ఎందుకు చెప్పండి .... రామ రామ యీ మొగాళ్ళ చాదస్తం.... బాగానే వుంది లెద్దురూ ఆ మొహం. వెంటనే ఫోన్ చెయ్యండి.... తెల్లారేలోగా కాన్పు జరిగితే నక్షత్రం కూడా గొప్పగా వుంటుంది" అన్నది శాంతి హడావుడి పెట్టేస్తూ.

"ఇదిగో చేస్తున్నా" అంటూ రెండుసార్లు తప్పు నంబర్ కొట్టి, మూడోసారి సరయిన నంబర్ దొరగ్గా, నర్సింగ్‌హోంకి విషయం చెప్పి, అడ్రస్సు యిచ్చి అంబులెన్సును త్వరగా పంపించమన్నాను. అవతలనుంచి సిస్టర్ కాబోల్ను, అయిదు నిమిషాల్లో పంపిస్తానని చెప్పగా, ఫోన్ పెట్టేసి, గబగబా తల దువ్వుకోసాగేను.

శాంతి త్వరత్వరగా చీర మార్చుకుని, కావలసిన గుడ్డల్ని చేతి సంచీలో సర్దుకుని, తల దువ్వుకుంటూన్న నన్ను చూసి నవ్వుతూ, "ఏమండీ యింతకూ నర్సింగ్ హోంలో చేరేది నేనా, మీరా?" అని అడిగింది.

"నువ్వే!" అన్నాను తెల్లబోయి ఆమె వంక చూస్తూ.

"చూడండి. బయట అంబులెన్సు హారన్ మోగుతోంది. మీ క్రాఫ్ దువ్వుకోవడం అయ్యేట్లు లేదీవేళ" అన్నది.

"ఓ.... అదా-అయిపోయింది" అంటూ దువ్వెనను అవతల పారేసి, సిగరెట్ పెట్టె, అగ్గిపెట్టెలను జేబులో పెట్టుకొని, "ఊఁ.... ఆ యామ్ రెడీ" అన్నాను శాంతి వైపు గర్వంగా చూస్తూ.

"నడవండి. పడవండి. అవతల అంబులెన్సువాడు హడావుడి పడిపోతున్నాడు. నేను యీలోగా తాళం వేసి వస్తున్నాను" అంటూ నన్ను బయటకు తరిమింది.

అంబులెన్సు తలుపు తీసిపట్టుకుని శాంతి లోపలికి ఎక్కేక, నేనూ లోపలికి ఎక్కి ఆమె ప్రక్కకు జరిగి కూర్చున్నాక "బుజ్జిగాడి పెళ్ళాం ఎట్లా వుంటుందో నండీ." అంటూ శాంతి స్పష్టంగా అంటూండటం విన్పించి. "బుజ్జిగాడి పెళ్ళానికేం! అచ్చు నీలాగే వుంటుంది. ముందు బుజ్జిగాడు అవతారం ధరించనీ" అన్నాను బుగ్గలు మృదువుగా నిమురుతూ.... అంబులెన్సు శరవేగంతో ముందుకు దూసుకుని పోతూండగా!

ఒకవ పేజీలో ఫోటో
చైతన్యమూర్తి – విజయవాడ